# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

తిరుపతి నెల్లూరు





ఆదివారం ఫిబ్రవరి 25 2024 పేజీలు : 8


## టీడీపీ - జనసేన అభ్యర్థుల తొలి జాబితా ఇదే..!



5

# వైకాపా ఇసుక బకాసురులను... ప్రజాకోర్టులో శిక్షిస్తాం!

- తాడేపల్లి ప్యాలెస్‌కు ఇసుక సొమ్ము ▸▸ దోచుకో-దాచుకో చందంగా దోపిడీ
- ఈ డబ్బుకు సర్కారే సమాధానం చెప్పాలి ▸▸ వైకాపా ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన పాశం సునీల్ కుమార్
- ఇసుక మాఫియాను అరికట్టాలి ▸▸ వైకాపా నేతలు బందిపోటు దొంగలను మించిపోయారు
- వైసీపీ మంత్రులే...ఇసుక దొంగలు వేల కోట్లు దోచుకుంటున్నారు ▸▸ వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధం
- చిట్టమూరు ఇసుక రీచ్ వద్ద ప్రజలతో కలిసి టీడీపీ, జనసేన నాయకులు నిరసన
- అన్నం,బిర్యాని మాదిరిగా ఇసుకను కూడా సీఎం జగన్‌తో సహా వైసీపీ శ్రేణులు తినేస్తున్నారు
- గూడూరు టీడీపీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్

2

ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా వస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతోందని నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్





ఇసుక రీచ్ వద్ద నిరసన తెలుపుతున్న టీడీపీ అభ్యర్థి పాశం, జనసేన, టీడీపీ కార్యకర్తలు



వైకాపా ఇసుక మాఫియాను అరికట్టాలి : పాశం సునీల్ కుమార్ ధ్వజం

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు... రామ్మోహన్ రావు

- రాంమ్మోహన్ రావు 'కు ఘన నివాళి పార్టీలకు అతీతంగా
- ఆయన నివాసానికి వేలాదిగా వచ్చిన నాయకులు అభిమానులు, మహిళలు

2



## నెల్లూరు టీడీపీదే!

- 10కి 10 గ్యారెంటీ • నేను మాట ఇస్తే తప్పను...!
- ఖచ్చితంగా వాళ్లకి షాపులిస్తాను • నక్కలోళ్ల జీవన స్థితి మారుస్తాను
- నిరుపేదలందరికి సొంతింటి కల నెరవేరుస్తాను
- సీఎంది వన్ మెన్ షో • ముఖ్యమంత్రి ఏది చెబితే అదే
- మినిస్టర్లు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులది ఏమీ లేదు
- నెల్లూరు నగరం 51వ డివిజన్ లో బాబు షూరిటీ - భవిష్యత్‌గ్యారెంటీ

6



ప్రజాప్రశ్న ఆదివారం 25 ఫిబ్రవరి 2024

# వైకాపా ఇసుక బకాసురలను ప్రజాక్షేత్రంలో శిక్షిస్తాం

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు,నేతలు ఎక్కడ చూసినా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని.సీఎం జగన్ ఏకంగా రూ.వేల కోట్ల ఇసుక దోపిడీ చేశారని గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. ఈ ఇసుక బకాసురులను ప్రజాకోర్టులో శిక్షిస్తామని హెచ్చరించారు..బందిపోటు దొంగలను మించి మంత్రులు ,వైసీపీ నాయకులు ఇసుకను దోపిడీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాలనలో జరుగుతున్న ఇసుక అక్రమ దోపిడీపై నిరసనగా చిట్టమూరు మండలం మెట్టు గ్రామం లోని ఇసుక రిచ్ నందు పార్టీ నాయకులు, జనసేన నాయకులు మరియు ప్రజలతో కలసి నిరసనలో పాల్గొన్నారు.మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం మోసపు మాటలతో అధికారంలోకి వచ్చి అందరిని మోసం చేసిందని ఆయన అన్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అక్రమంగా ఇసుక దోపిడీ చేసి వేల కోట్లు దోచుకు తింటున్నారు అని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా నేతల కనుసన్నల్లో 500కి పైగా రీచ్‌ల్లో అక్రమంగా,ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు అని ఆయన అన్నారు.వైకాపా అధికారంలోకి రాగానే తెదేపా ఇచ్చిన ఉచిత ఇసుక విధానాన్ని రద్దు చేసిందని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక తరలించి కోట్లు సంపాదించారు అని ఆయన అన్నారు.ఇక్కడ ఇసుక తరలించడం వలన చుట్టూ పక్కల ఉన్న గ్రామాలకు త్రాగు నీరు అందకుండా ప్రజలు ఇబ్బందులు పెడుతున్నారు అని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని తేలుస్తూ వాటికి సంబంధించిన ఫొటోలు, నకిలీ బిల్లుల పుస్తకాలు, తదితర ఆధారాలతో కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి వెళ్లిందని ఆయన తెలిపారు.అయినప్పటికీ ప్రభుత్వం ఇసుక దోపిడి మాత్రం ఆపటం లేదు అని ఆయన మండిపడ్డారు.రాబోయే రోజులలో ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు , మద్దాలి సర్వోత్తమ రెడ్డి,నాయకులు జనార్ధన్ రెడ్డి,రాజేష్ రెడ్డి,కోకొల్లు మధు యాదవ్,తీగల సురేష్ ,జలీల్ అహ్మద్,మోహన్ రెడ్డి,చిన్నారావు ,కాపులురు చెంచురామయ్య, మురళి,వేముల సునీల్,సందీప్,సాయి,జనసేన నాయకులు ఇంద్రవర్ధన్,సాయి తదితరులు పాల్గొన్నారు.





అన్నం, బిర్యాని మాదిరిగా ఇసుకను కూడా సీఎం జగన్‌తో సహా వైసీపీ శ్రేణులు తినేస్తున్నారని గూడూరు నియోజకవర్గ తేదేపా అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ విమర్శించారు. టీడీపీ ఆధ్వర్యంలో 'ఇసుక సత్యాగ్రహ నిరసన' నిర్వహించారు. తొలుత పార్టీ శ్రేణులు ఇసుక గుట్టఎక్కి ఇసుక మాఫియాను అరికట్టాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలతో నిరసన తెలిపారు. గత ప్రభుత్వంలో ఇసుకను ప్రజలకు ఉచితంగా అందించామని.. ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఒక్కొక్క ఇసుక ర్యాంపునకు ఒక్కో నాయకుడికి నెలకు రూ.కోట్లకు అమ్మేసి ఆ డబ్బును నెలనెలా తాడేపల్లి ప్యాలెస్‌కు తరలిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇసుక ఆదాయం ఇటు ప్రజలకైనా, అటు ప్రభుత్వానికైనా దక్కాలి గాని నేరుగా సీఎం జగన్‌కు, వైసీపీ శ్రేణులకు దక్కుతుందని విమర్శించారు. రోజుకు రోజుకు ఇసుక మాఫియా పెరిగిపోతుందని, వైసీపీ ఇసుక బకాసురులు ఇసుకను దోపిడీ చేస్తూ రౌడీ పాలన కొనసాగిస్తున్నారన్నారు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీలో ఇసుక మాఫియా పేట్రేగుతోందని, ఇసుకను అక్రమంగా తరలించడం ద్వారా వస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాల్‌సకు చేరుతోందని గూడూరు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నిప్పులు చెరిగారు. ఇసుకను అడ్డంపెట్టుకుని రూ. వందల కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. నిబంధనలు పాటించకుండా, ఎలాంటి అనుమతులు లేకుండానే ఇసుకను ఇష్టానుసారంగా తవ్వేస్తున్నారని మండిపడ్డారు. దీనికి వైసీపీ ప్రభుత్వం సమాధానం చెప్పితీరాలని పాశిం సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.వైకాపా మంత్రులు, ఎమ్మెల్యేలు,నేతలు ఎక్కడ చూసినా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని.సీఎం జగన్ ఏకంగా రూ.వేల కోట్ల ఇసుక దోపిడీ చేశారని పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు.ఇసుక తోడేసి విధ్వంసం చేయిస్తున్నారు అని 2022 నుంచి పూర్తిగా వైకాపా నేతలకే ఇసుక దందా జోరుగా సాగుతోంది అని ఇసుకలో వాటాల కోసం విచ్చల విడిగా చేస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు జేబులు నింపుకోడానికి ఇసుక మాఫియాగా ఏర్పడ్డారని, ఇసుకను అక్రమంగా తరలిస్తున్న సొమ్ము తాడేపల్లి ప్యాలెసకే వెళ్తోందని దుయ్యబట్టారు. అలా కాకపోతే.. ఈ డబ్బు ఎక్కడకు వెళుతోందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు రామ్మోహన్ రావు

- మాజీ మంత్రి పరసా వెంకటరత్నం
- మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం
- ఎప్పటికీ ప్రజల మనసులో నిలిచిపోయే మహానేత రామ్మోహన్ రావు
- తేదేపా సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాశ్ రావు
- ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు
- మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాజకీయ రంగాల్లో చెరగని ముద్రవేసుకుని ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగాప్రజల కోసం మంచి పనులు చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత కంకణాల రామ్మోహన్ రావు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్మనీయుడుగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని మాజీ మంత్రి మాజీ ఎమ్మెల్యే పరసా వెంకటరత్నం, నెలవల సుబ్రహ్మణ్యం, వల్లూరు సూర్యప్రకాశ్ రావు ఉద్ఘాటించారు. ఆవిర్భావం ముందు నుంచి తెలుగుదేశం పార్టీని ఆ పార్టీకి కంచుకోటగా నిలబడి మండలాన్ని కంచుకోటగా మార్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి రామ్మోహన్ రావని కొనియాడారు. ఓజీలిలోని



ఆయన నివాసంలో శనివారం

తేదేపా సీనియర్ నాయకులు దివంగత టీడీపీ నేత కంకణాల రామ్మోహన్ కు పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు , ఇతర పార్టీల నాయకులు, వేలాదిగా నేతలు తరలివచ్చారు .ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆయన నివాసంలో సంస్మరణ సభ కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.కార్యక్రమానికి జనం పోటెత్తారు. ఓజిలి మండలం నలుమూలల నుంచి అభిమానులు విశేషంగా తరలివచ్చారు. 30 గ్రామాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించి కష్టకాలంలో ఆ కుటుంబాలకు బాసటగా నిలిచిన కంకణాల రామ్మోహన్రావు ప్రజల గుండెల్లో కలకాలం నిలిచిపోతారని అభిప్రాయపడ్డారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. పార్టీ ఎల్లవేళలా తమ కుఅండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి మారుడు వారి కుమారుడు కంకణాల సత్య వరప్రసాదరావు మనోధర్యంతో ముందుకు వెళ్లి తండ్రి బాటలోనే పయనించి ఆశయాలకు అనుగుణంగా పనిచేసే తెలుగుదేశం పార్టీని ముందుండి నడిపించాలని నేతలు ఆకాంక్షించారు.సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం, సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెదేపా సీనియర్ నాయకులు వల్లూరు సూర్యప్రకాష్ రావు, పాడి వెంకటస్వామి,మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి,తెదేపా యువ నాయకులు సతీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ప్రకాష్ నాయుడు, పాడి వెంకటసుబ్బయ్య, షేక్ ఖలీల్, అల్లా బక్షు, కార్తీక్ రాజు, వినోద్ కుమార్ , కోఆప్షన్ సభ్యులు ఖాదర్బాషా, ప్రభాకర్ రాజు, మహేంద్ర, కార్తీక్ రాజు, పురుషోత్తం రాజుపలువురు నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.







ప్రజాప్రశ్న
ఆదివారం 25 ఫిబ్రవరి 2024

# ఫ్యాన్ రెక్కలు విరిచేందుకు ప్రజలు సిద్ధం



▶▶ అభివృద్ధి పాలన ఎవరిదో, విధ్వంస పాలన ఎవరిదో ప్రజలకు తెలుసు.

▶▶ రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు వైసిపి నాయకులకు దమ్ముందా.?

▶▶ జగన్ రెడ్డి సిద్ధం అని సభలు పెట్టి అశుద్ధం మాటలు చెపుతున్నారు.

▶▶ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు.- షేక్. అబ్దుల్ అజీజ్

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగరం 52వ డివిజన్లోని షాసా మహల్, ఇసుక డొంక ప్రాంతాల్లో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి నారాయణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ

వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ రెక్కలు విరిచేయడానికి జనం కసితో సిద్ధంగా ఉన్నారని అభివృద్ధి పాలన ఎవరిదో విధ్వంస పాలన ఎవరితో ప్రజలకు బాగా తెలుసని అన్నారు.బూటకపు ప్రసంగాలు మాని వైసీపీ నాయకులు బహిరంగ చర్చకు రావాలని ఎవరిది స్వర్ణ యుగ పాలనో ఎవరిది రాతియుగ పాలనో తేల్చుతామని, అసలు రాష్ట్ర అభివృద్ధిపై చర్చించే దమ్ము వైసిపి నాయకులకు ఉందా అని ప్రశ్నించారు.జగన్ సిద్ధం అని సభలు పెట్టి అసుద్ధం మాటలు మాట్లాడుతున్నారని, 2019లో ప్రజలు ఇచ్చిన ఒక్క ఛాన్సె జగన్ కు రాజకీయంగా చివరి ఛాన్స్ అని అన్నారు.దేశంలోనే అత్యంత ధనిక ముఖ్య మంత్రిగా మారిన జగన్ కు పేదల జీవితాల గురించి మాట్లాడే అర్హత లేదని, అన్ని వర్గాల వారిని మోసం చేస్తూ జగన్ సామాజిక ద్రోహం చేస్తున్నారని అన్నారు.టిడిపి తెచ్చిన 120 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి రద్దు చేశారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్ ప్లాన్ నిధులను దాదాపు లక్ష కోట్ల రూపాయలు దారి మళ్ళించారని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పేరు చెబితే అధిక ధరలు, పన్నులు, చార్జీల పెంపు, అప్పులు, బాదుడు, మోసాలు, దొంగ ఓట్లు, హింస రాజకీయాలు మాత్రమే గుర్తుకువస్తాయని అన్నారు.కార్యక్రమంలో ఇక్బాల్, యత్రబ్, పాషా మొహిద్దిన్, షాహీనా, సుధీర్, చోటు, శిరీష, తదితరులు పాల్గొన్నారు.



# సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా నెలవల విజయశ్రీ

**నాయుడుపేటప్రతినిధి(ప్రశ్నన్యూస్)** :సూళూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నెలవల విజయశ్రీ ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడారు. తన కుమార్తె నెలవల విజయశ్రీ ని సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి



తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవల విజయశ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించి చంద్రబాబు నాయుడు కు కానుక ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు తన కుమార్తె విజయ శ్రీ ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గూడూ రు సుధీర్ రెడ్డి, అవదానం సుధీర్, చెందేటి సుజాత మ్మ, గుంట మడుగు సుగు ణమ్మ పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం




▶▶ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు గూడూరు నియోజకవర్గంలో సమిష్టిగా పోరాడాలని ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి కోరారు. గూడూరు పట్టణంలోని గమళ్ళపాళెం ప్రాంతంలో ఏర్పాటై ఉన్న సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో నియోజక వర్గంలో చేపటాల్సిన కార్యక్రమాలపై నాయకులు చర్చించారు. అనంతరం ఏఐటియూసీ జిల్లా అద్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గతేడాది నవంబరులో నియోజకవర్గ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తు న్నాయన్నారు. దేశ, రాష్ట్ర స్ధాయిలో పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలను గూడూరులో విజయవంతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని వైకాపా ప్రభుత్వం చెప్పినప్పటికీ హామీని అమలు చేయలేదన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటియూసీ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పార్టీ పటిష్టంగా ఉందన్నారు. గూడూరులోనూ పార్టీ బలోపేతానికి, అనుబంధ సంఘాల పటిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీకేఎంయు జిల్లా కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్, ఏఐటియూసీ జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, సీపీఐ నియోజక వర్గ కార్యదర్శి శశికుమార్, నాయకులు చంద్రయ్య, నారాయణ, గుండాల రమేష్, మురళి, సుబ్రమణ్యం, యాకోబు, క్రిష్ణ, భాస్కర్, శేషయ్య, ఎల్కే. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం ఇచ్చిన అమరేంద్ర యాదవ్..!!!!





**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా ఓజిలి మండలం నెమళ్ళ పూడి గ్రామంలోని బీసీ కాలనీలో నూతనం గా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి ఓజిలి మండలం అత్తి వరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్చూరు పెద్ద చెంగయ్య యాదవ్ కుమారు డు పాల్చూరు అమరేం ద్రయాదవ్ శనివారం 50 వేల రూపాయల నగదును విరాళంగా అం దజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు విరాళం అందజేసిన అమరేంద్ర యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అమరేందర్ యాదవ్ మాట్లాడు తూ మండలంలోని 26 పంచాయి తీలోని 52 గ్రామాల్లో ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించడం లో తమ శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి సేవా ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని తెలిపా రు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడు తనతో కల్పించిన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అమరేంద్ర యాదవ్ సేవా కార్యక్రమాల పట్లమండల ప్రజలు, నాయకులు, మేధావులు అభినంది స్తున్నారు.ఈ కార్య క్రమంలో చల్లా శ్రీధర్ రెడ్డి, మునీంద్ర యాదవ్,శరత్,అనిల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అభ్యర్థిగా ఆదరించండి, ఆశీర్వదించి గెలిపించండి



▶▶ సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి-నెలవల విజయశ్రీ

**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ మహిళా అభ్యర్థిగా పోటీ చేస్తున్న తననుఆదరించి, ఆశీర్వదించి గెలిపించాలని టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ అన్నారు. నాయుడుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడారు.సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనను ప్రకటించిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీకి, ప్రజలకు అందుబాటులో ఉంటాననితెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు టిడిపి మహిళా అభ్యర్థిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ విజయం కోసం పనిచేసి, తన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆమె వెంట మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, గూడూరు సుధీర్ రెడ్డి,అవధానం సుధీర్, పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 25 ఫిబ్రవరి 2024

# ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష నిర్వహణ కు కట్టు దిట్టమైన ఏర్పాట్లు

- తిరుపతి జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ
- పరీక్షా కేంద్రానికి ఉ.10.15 గం.ల తరువాత వచ్చిన అభ్యర్థులు అనుమతించబడరు
- అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు
- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు: జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** ఈనెల 25వ తేదీన (నేడు) నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్ష కోసం జిల్లాలో కట్టు దిట్టమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 న (నేడు) ఆదివారం ఉ. 10:30 గంటల నుంచి మ. 01:00 గంట వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఉదయం 09:30 గంటల నుంచి 10 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా కేంద్రానికి ఉ.10.15 గం.ల తరువాత వచ్చిన అభ్యర్థులు అనుమతించబడరని తెలిపారు. గ్రూప్- 2 పరీ క్షల నిర్వహణ కు జిల్లా లో 61 పరీక్షా కేం ద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 27,894 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 31 మంది రూట్ ఆఫీసర్లు, 61 మంది లైజన్ ఆఫీసర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా హాలు లోకి మొబైలు ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకు రావాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందో బస్తు కల్పించామని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు లో ఉంటుందన్నారు. జిల్లాలో జరగబోయే ఏపిపిఎస్సి గ్రూప్ 2 పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థుల సందేహాల నివృత్తి కొరకు హెల్ప్ డెస్క్ నెంబర్ 9000665565, 9676928804 ను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని, పరీక్ష మొదలైన దగ్గర్నుంచి పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుంచి అభ్యర్థులు బయ టకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓఆర్ఎస్ మెడికల్ కిట్ తో పాటు ఒక ఏఎన్ఎం ఏర్పాటుకు చర్యలు చేప ట్టామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జిల్లాలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు



**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** రీ సర్వే, గృహ నిర్మాణ శాఖ, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ప్రాధాన్యత భవనాల నిర్మాణం తదితర సంబంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువు లోపు పురోగతి సాధించాలి అని, జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. శనివారం ఉదయం సిఎస్ క్యాంపు కార్యాలయం విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వర్చువల్ విధానం లో రెవెన్యూ ఫేజ్ -3 రీ సర్వే, ఇనామ్ మరియు ఫ్రీ హోల్డ్ ఆఫ్ అసైన్డ్ భూములు, పేదలందరికీ ఇళ్ళు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణ శాఖ లో గృహ నిర్మాణ పురోగతిపై, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖపై కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం అమలు, వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకుంటున్న చర్యలు, ప్రాధాన్యత భవనాల పురోగతి, వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంబం సంక్షేమకు సంబంధించి జగనన్న ఆరోగ్య సురక్ష, సంతృప్త స్థాయిలో అర్హులైన అందరికీ ఆరోగ్యశ్రీ కార్డుల డిస్ట్రిబ్యూషన్ అంశాలపై కలెక్టర్ల స్పందన వంటి పలు అంశాలపై సంబంధిత కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడుతూ రీ సర్వే, గృహ నిర్మాణ శాఖ, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు తదితర సంబంధిత అంశాలపై ప్రణాళికా బద్ధంగా పని చేసి నిర్దేశిత గడువులోపు పురోగతి సాధించాలి అని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అన్నారు. జిల్లాలో గ్రూప్ 2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు పథక సంచాలకులు డ్వామా శ్రీనివాస ప్రసాద్, డిసిహెచ్ఎస్ ఆనంద మూర్తి, జిల్లా సర్వే అధికారి జయరాజ్, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి విజయ్ కుమార్, డీపీఎంఓ శ్రీనివాస్, జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయ కర్త రాజ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 2న చంద్రబాబు నెల్లూరు రాక..?

- నెల్లూరు నగరంలో బహిరంగ సభ
- బాబు సమక్షంలో టీడీపీలో చేరనున్న వీపీఆర్ దంపతులు



**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మార్చి 2న నెల్లూరు నగరానికి రానునట్లు సమాచారం. ఈ మేరకు జిల్లా నేతలకు సూచాయిగా సమాచారం అందింది. నెల్లూరు నగరంలో ఈ సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. ఈ బహిరంగ సభలోనే రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తో పాటు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు, పలువురు సర్పంచులు, నేతలు చంద్రబాబు సమక్షంలో టీడీపీ లో చేరను న్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి రాజ్యసభ సభ్యత్వా నికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తమతో పా టు కలిసి వచ్చే ముఖ్య నేతలను కూడా తెలుగుదేశం పార్టీలోకి వారు ఆ హ్వానించారు. నెల్లూరు నగరంలోని ఎస్ వి జి ఎస్ కళాశాల గ్రౌండ్స్ లేదా వీ పి ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఈ సభను ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు సాగు తున్నాయి. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ అధినేత చంద్రబా బు నాయుడు బిజీ షెడ్యూల్లో ఉండటం వల్ల చివరి నిమిషంలో చిన్నపాటి మార్పులు జరిగితే మాత్రం ఒకరోజు అటు ఇటు ఈ సభను ఏర్పాటు చేస్తారు.

# పాశిం సునీల్ గెలుపు తథ్యం : కోట శ్రీనివాసులు



**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి, కుమ్మరి శాలి వాహ న కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రావి గుంటపాలెం గ్రామానికి చెందిన కోట శ్రీనివాసులు గూడూ రు నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థిగా పాశిం సునీల్ కుమార్ ని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సునీల్ ఓడిపోయినప్పటికీ అప్పటినుంచి ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్య లపై నేటి వరకు ఆలు పెరగని పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు ప్రజల మనిషి పాశిం సునీల్ కుమారే ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల మధ్య గుర్తిండిపోయారని శనివారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా పాశిం సునీల్ కుమార్ ని ప్రకటించడం తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది అని సునీ ల్ గెలుపు తధ్యమని ఆయన గెలుపుని ఎవరు ఆపలేరని కోట శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా బాలసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు.

# టిడ్కో ఇళ్ల వద్ద తెలుగుయువత ఆందోళన

- నెల్లూరు నగరంలో భారీ బైక్ ర్యాలీ
- లబ్ధిదారులకి టిడ్కో గృహాలు ఇవ్వాలంటూ నినాదాలు
- ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై మండిపడ్డ తెలుగుయువత
- అధ్వానంగా మారిన గృహాలు, పార్కులను చూసి ఆవేదన
- అసలు ఎమ్మెల్యే ఉన్నాడా...? లేడా...?



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** గడిచిన ఐదేళ్ళ...పూర్తయిన టిడ్కో గృహా లను లబ్ధిదారులకు జగన్ ప్రభుత్వం ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసి స్తూ... తెలుగు యువత ఆందోళనకు దిగింది. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజ యభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో....తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు నెల్లూరు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి భగత్ కాలనీలోని టిడ్కో గృ హాల వద్దకు ముట్టడించారు. రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద ఎత్తున నినాదాలు హోరెత్తించారు. అనంతరం వారు టిడ్కో గృహాలను, పార్కులను పరిశీలిం చారు. పేదలు నివసిస్తున్న ఇళ్లను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నా...ఈ ప్రభుత్వానికి కనీసం చలనం లేదా అని ధ్వజమెత్తారు. అసలు సిటీ ఎమ్మెల్యే ఉన్నాడా...లేడా అని మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలుగు యువత నాయకులు మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2019లోనే...మాజీ మంత్రి నారాయణ...భారీ వ్యయంతో షేర్ టెక్నాలజీతో నిరుపేదల కోసం టిడ్కో గృహాలను తీసుకు వచ్చారన్నారు. వాటిని లబ్ధిదారులకి ఇవ్వకుండా...మో సం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. నారాయణ అభివృద్ధి గురించి మాట్లా డే అర్హత మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను...గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకి ఎందుకు ఇవ్వలేదని వారు సూటిగా ప్రశ్నించారు. నెల్లూరు సిటీని అభివృద్ధి చేసింది నేనని అనిల్ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో నగరాన్ని నారాయణ 90 శాతం అభివృద్ధి చేస్తే...ఆ మిగతా పది శాతం పూర్తి చేయకుండా వదిలేసిన మీరు మాట్లాడడం హా స్యాస్పదమన్నారు. ఎన్నికలు వస్తున్నా యని...మంత్రులు, ఎమ్మెల్యేలు చుట్టపు చూపుగా వచ్చి... ఇద్దరు ముగ్గురి మాత్రమే తాళాలు ఇచ్చి వెళ్లిపో వడం దారుణమన్నారు. వెంకటేశ్వరపురం, అల్లీపురం టిడ్కో గృహాల వద్ద లబ్ధిదారులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతు న్నా...ఎమ్మెల్యే, అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. వెంటనే లబ్ధిదారులకి టిడ్కో గృహాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తెలుగుయువత ఆధ్వర్యంలో పెద్ద ఎత్తన ఆందోళనకు దిగుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
ఆదివారం 25 ఫిబ్రవరి 2024



## స్మార్ట్ సిటీ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

**తిరుపతి బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** స్మార్ట్ సిటీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ అఫ్ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ 33వ సమావేశం మెటర్నరీ హాస్పిటల్ సమీపంలోని మున్సిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ బోర్డ్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ జి. లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురోగతిలో ఉన్న 25 పనులు, శ్రీనివాస సేతు పనులు త్వరితగతిన పూర్తి కావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్మార్ట్ సిటీ నిధులు మంజూరు కాబడిన పనుల వివరములను సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ కలెక్టర్ కి తెలియజేసారు.ఈ సమావేశంలో డైరెక్టర్ లు అయిన ఎస్పీ శ్రీమతి మలికా గర్గ్, తుడా వి.సి వెంకట నారాయణ, ఏపీ యు ఎఫ్ ఐ టి సి.మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి బి.హరిత, భారత ప్రభుత్వం నుండి నామినేట్ చేయబడిన డైరెక్టర్ రవిచంద్ర, అండర్ సెక్రటరీ ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీమతి డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ బి. రామచంద్ర రెడ్డి, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ వి.ఆర్. చంద్ర మౌళి పాల్గొన్నారు.

## తేదేపా నాయకులు సంబరాలు





- టిడిపి అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ నుప్రకటించడంతో హర్షం వ్యక్తం చేసిన తేదేపా నాయకులు
- మిఠాయిలు పంచిబాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న తెదేపా నాయకులు

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ):** గూడూరు తేదేపాఎమ్మెల్యే అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ ను తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం పై గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద తేదేపా నాయకులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు తేదేపా నాయకులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమితో వైసిపి పార్టీ ప్రజాక్షేత్రం లో వైసిపి ప్రభుత్వం సైకో సీఎం జగన్ మోహన్ నుండి తుడిచిపెట్టుకు పోయేలా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని మెజార్టీతో గెలిపించుకుంటామని గూడూరు అభివృద్ధి పథంలో నడిపించుకుంటామని వారు తెలిపారు..రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ, రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. అవినీతి అక్రమాలతో నిండిపోయిన అసమర్థ, అహంకార వైసిపి పాలనతో విసిగిపోయిన వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. టిడిపి హయాంలో చేసిన నియోజకవర్గ అభివృద్ధిని గుర్తు తెచ్చుకున్న ప్రజలు టిడిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.


# టీడీపీ - జనసేన అభ్యర్థుల తొలి జాబితా ఇదే..!



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ టీడీపీ, జనసేన నేతలు, కార్య కర్తలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరు ణం రానే వచ్చింది. ఇందులో భాగంగా టీడీపీ జన సేన తరుపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలయ్యింది. ఈ సం దర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్య ర్థుల పేర్లను ప్రకటించారు. మొత్తం 175 స్థానాల కు గానూ తొలివిడతలో భాగంగా 118 పేర్లతో జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా వేదికపై రెండు పార్టీల నుంచి ముగ్గురు సభ్యుల చొప్పున ఆశీనులయ్యారు. ఇందులో భాగంగా టీడీపీ నుంచి చంద్రబాబు, అచ్చెన్నాయుడు, యన మల రామకృష్ణుడు హాజరుకాగా... వైసీపీ నుంచి పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, నాగబాబు ఉన్నారు. ఈ సందర్భంగా స్పందించిన పవన్, బాబు... రాష్ట్ర ప్రయోజనాలకోసం టీడీపీ - జనసేన కలయిక జరిగిందని తెలిపారు. బీజేపీ కలిసి వస్తే అప్పుడు తగిన నిర్ణయాలు తగిన సమ యంలో తీసుకుంటా మని వెల్లడించారు. ఈ సందర్భంగా 94 సీట్లలో టీడీపీ అభ్యర్థులను ప్రకటించగా... జనసేనకు 24 అసెంబ్లీ, 3 పార్ల మెంట్ సీట్లు కేటాయించినట్లు చంద్రబాబు ప్రక టించారు. ఈ సందర్భంగా స్పందించిన పవన్.. భారతీయ జనతాపార్టీని దృష్టిలో పెట్టుకుని కూడా జనసేన పరిమితమైన స్థానాల్లో పోటీచేయాలని నిర్ణయించుకుందని అన్నారు.

**సామాజికవర్గ సమీకరణలు ఇలా....:** టీడీపీ-జనసేన ఉమ్మడిగాప్రకటించిన 99 మంది అభ్య ర్థుల ఉమ్మడి జాబితాలో బీసీ సామాజికవ ర్గానికి 19 సీట్లు లభించాయి. అదేవిధంగాఎస్సీ సామాజి కవర్గానికి చెందిన20 మంది అభ్యర్థులు ,ఎస్టీ సామాజికవర్గానికి3సీట్లు లభించాయి. ఇక పవన్ కళ్యాణ్ సొంత సామాజికవర్గమైన కాపులకు 10మందికి అవకాశం దక్కింది. అదేవిధంగా కమ్మ సామాజికవర్గానికి చెందిన 22 మంది, రెడ్డి సామా జికవర్గానికి చెందిన వారు 17మంది అభ్యర్థులు న్నారు. వైశ్య సామాజికవర్గం నుండి రెండు స్థానా లు, క్షత్రియ సామాజిక వర్గానికి నాలుగు స్థానాలు, వెలమ సామాజికవర్గానికి ఒక స్థానంతోపాటు మైనార్టీ సామాజికవర్గానికి ఒక్క స్థానం కేటాయించారు దీంతో సామాజిక సమీకరణల్లో వైసీపీ, టీడీపీ-జనసేన కూటమి పోటీ పడుతున్నట్లుగా కనిపిస్తోంది. ఆ యా సామా జిక వర్గాల ఓట్లకోసం అన్ని పార్టీలు ప్రయత్నిస్తు న్నా యని సీట్ల ప్రకటన ద్వారా స్పష్టమౌతోంది.

**-సామాజికవర్గాల వారీగా అభ్యర్థులు వీరే....:** టీడీపీ-జనసేన ఉమ్మడిజాబితాలో సీట్లు పొందిన బీసీ అభ్యర్థులు వారి స్థానాలను పరిశీలిస్తే 1. ఇచ్ఛాపురం- బెందాళం అశోక్, 2. టెక్కలి- అచ్చెన్నాయుడు, 3. ఆముదాలవలస- కూన రవి, 4. గజపతి నగరం- కొండపల్లి శ్రీనివాస్, 5. విశాఖ వెస్ట్ -గణబాబు, 6. నర్సిపట్నం - అయ్యన్నపాత్రుడు, 7. తుని - యనమల దివ్య, 8. రాజమండ్రి సిటీ- ఆదిరెడ్డి వాసను, 9. ఆచంట- పితాని సత్యనారాయణ, 10.





నూజివీడు- కే పార్ధసారధి, 11. పెడన - కాగిత కృష్ణప్రసాద్, 12. బందరు కొల్లు రవీంద్ర, 13. రేపల్లె -అనగాని సత్య ప్రసాద్, 14. మైదుకూరు- పుట్టా సుధాకర్ యాదవ్, 15. పత్తికొండ-శ్యాంబాబు. 16. రాయదుర్గం- కాల్వ శ్రీనివా సులు, 17. పెనుకొండ- సవితమ్మ, 18. అనకాపల్లి(జనసేన) కొణతాల రామకృష్ణ, 19. నెల్లిమర్ల (జనసేన) లోకం మాధవి ఉన్నారు.ఇక ఎస్సీ అభ్యర్థుల విషయానికి వస్తే .: 1. రాజాం- కొండ్రు మురళీచ,2. పార్వతిపురం - విజయ గోనెల, 3. పాయకరావుపేట- వంగలపూడి అనిత, 4. పి.గన్నవరం- మహాసేన రాజేష్, 5. చింతలపూడి- సొంగ రోషన్, 6. తిరువూరు -కొలికపూడి, 7. పామర్రు- వర్ల కుమార్ రాజా, 8. నందిగామ- తంగిరాల సౌమ్య, 9. తాడికొండ- తెనాలి శ్రావణ్., 10. వేమూరు- నక్కా ఆనందబాబు, 11. పత్తిపాడు - రామాంజనే యులు, 12. ఎర్రగొండపాలెం ఎరిక్షన్ బాబు, 13. సంతనూతలపాడు - విజయ్ కుమార్, 14. కొండెపి - బాల వీరాంజనేయ స్వామి, 15. గూడూరు - సునీల్ బాబు, 16. సుళ్లూరుపేట - నెలవల విజయ శ్రీ, 17. కొడుమూరు - దస్తగిరి, 18. సింగనమల - బండారు శ్రావణి, 19. మడకశిర - సునీల్ కుమార్, 20. గంగాధర నెల్లూరు - థామస్ లుసీట్లు పొందినవారి జాబితాలో ఉన్నారు.ఎస్టీ సామాజికవర్గం నుండి.ఎస్టీ సామాజికవర్గంలో 1. కురుపాం తొయ్యక జగదీష్, 2. సాలూరు - గుమ్మడి సంధ్యారాణి, 3. అరకు -దొన్నుదొర ఉన్నారు.కాపు సామాజిక వర్గం నుండి.. 1. పెద్దాపురం - నిమ్మకాయల రాజప్ప, 2. కొత్త పేట-బండారు సత్యనందరావు, 3. జగ్గంపేట-జ్యోతుల అప్పా రావు, 4. పాలకొల్లు-నిమ్మల రామానాయుడు, 5. ఏలూరు-బడేటి రాధా కృష్ణ, 6. విజయవాడ(సెంట్రల్) - బోండా ఉమ, 7. సత్తెనపల్లి - కన్నా లక్ష్మీనారాయణ,8. నెల్లూరుసిటీ- నారాయణ, 9. రాజానగరం - బత్తుల బలరామకృష్ణ, 10. కాకినాడ రూరల్ - పంతం నానాజీలు ఉన్నారు.కమ్మ సామాజిక వర్గం నుం డి.. 1.విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణబాబు, 2. మండపేట - వేగుళ్ల జోగేశ్వరరావు, 3. తణు కు - ఆరిమిల్లి రాధాకృష్ణ. 4. గన్నవరం - యార్ల గడ్డ వెంకట్రావు, 5. గుడివాడ - వెనిగండ్ల రాము, 6. విజయవాడ (ఈస్ట్) - గద్దె రామ్మోహన్, 7. మంగళగిరి నారా లోకేష్, 8. పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర, 9. చిలకలూరిపేట పత్తిపాటి పుల్లారావు, 10. వినుకొండ జీవీ ఆంజనేయులు, 11. పర్చూరు ఏలూరి సాంబశివరావు, 12. అద్దంకి- గొట్టిపాటి రవి కుమార్, 13. ఒంగోలు - దామచర్ల జనార్దన్, 14. ఉ దయగిరి - కాకర్ల సురేష్, 15. ఉరవకొండ - పయ్యావుల కేశవ్, 16. కళ్యాణ దుర్గం - అమిరినేని సురేందర్ బాబు, 17. రాప్తాడు -పరిటాలసునీత, 18. హిందూపురం బాలకృష్ణ, 19. నగరి గాలి భాను ప్రకాష్, 20. కుప్పం చంద్రబాబు, 21. తెనాలి నాదెండ్ల, 22. చిత్తూరు జగన్మోహన్ రావులు సీట్లు పొందిన వారిలో ఉన్నారు.

**రెడ్డి సామాజిక వర్గం నుండి.**

1. అనవర్తి నల్లమిల్లిరామకృష్ణారెడ్డి, 2. మాచర్ల జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, 3. కనిగిరి - ఉగ్ర నరసింహారెడ్డి, 4. కావలి కావ్య కృష్ణారెడ్డి, 5. నెల్లూరు రూరల్ - కోటంరెడ్డి, 6. కడప మాధవి రెడ్డి, 7. రాయచోటి -రాం ప్రసాద్ రెడ్డి, 8. పులివెందుల - బీటెక్ రవి, 9. ఆళ్లగడ్డ - అఖిల ప్రి య, 10 శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్ రెడ్డి, 11. పాణ్యం - గౌరు చరితా రెడ్డి, 12. బనగానిపల్లె - బీసీ జనార్దన్ 34, 13. 5 కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, 14. తాడిపత్రి అస్మిత్ రెడ్డి, 15. తంబళ్లపల్లె -జ యచంద్రారెడ్డి, 16. పీలేరు - నల్లారి కిషోర్ కు మార్ రెడ్డి, 17. పలమనేరు - అమర్నాథ్ రెడ్డి లు సీట్లు పొందారు.వైశ్య సామాజిక వర్గానికి చెందినఅభ్యర్థులు విషయానికి వస్తే :1. జగ్గయ్య పేట - శ్రీరాం తాతయ్య, 2. కర్నూలు - టీజీ భర˘త్.. ఇక, వెలమ సామాజిక వర్గం అభ్యర్థి 1. బొ బ్బిలి - బేబీ నాయనా పేరు ప్రకటించారు.. క్ష త్రియ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులు.. 1. విజయనగరం - అదితి అశోక్ గజపతి రాజు, 2. ముమ్మిడివరం దాట్ల సుబ్బరాజు, 3. ఉండి మంతెన రామరాజు, 4. బాపట్ల - వేగేశ్న నరేంద్ర వర్మ పేర్లను ప్రకటించారు.. మైనార్టీ అభ్యర్థి విష యానికి 1. నంద్యాల -ఫరూక్ పేరును ప్రకటించారు

ప్రజాప్రశ్న
ఆదివారం 25 ఫిబ్రవరి 2024

# టీడీపీ రాగానే నిరుపేదల జీవన విధానం మారుస్తాం






- 48వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ
- ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడిన మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు, ప్రజలు
- పొర్లుకట్టలోని నిరుపేదలందరికీ ఇళ్లు మంజూరు చేస్తాం
- పిల్లల చదువు కోసం శాశ్వత స్కూల్‌ను ఏర్పాటు చేస్తాం
- వైసీపీ పాలనలో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజలు
- మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ
- టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణ

**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్) :** టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓ ప్రణాళి కాబద్ధంగా నిరుపేదల జీవన విధానం మార్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి, నెల్లూరు నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు 48వ డివిజన్ పరిధిలోని పొర్లుకట్ట పైభాగంలో ఆయన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ మినీమేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యపాలనతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంతవాసులు నారాయణ ఎదుట వాపోయారు. ఇందుకు స్పందించిన ఆయన రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రజాసంక్షేమమే ధ్యేయం గా పాలన అందచేస్తామని చెప్పారు. ముందుగా ఇక్కడి ప్రాంతవాసులంతా ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని వారికి సూచించారు. అనంతరం ప్రజలందరినీ ఆప్యాయంగా పలకరిస్తు ముందుకు కదిలారు. డివిజన్‌కు విచ్చేసిన నారాయణకు టీడీపీ శ్రేణులు, స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికా రు. పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ పొర్లుకట్ట పైభాగంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెం టీ కార్యక్రమానికి విశేష స్పందన లభించిం దన్నారు. ఈ ప్రాంతవాసులంతా రోజువారీ కూలీలని తెలిపారు. మధ్యాహ్నం దాకా పని చేస్తే 200 రూపాయలు, అదృష్టం బాగుండి సాయంత్రం వరకు పని ఉంటే 600 రూపాయలు వస్తుందన్నారు. ఇక్కడి వారికి కనీసం ఇళ్లు కూడా లేకపోవడం,

ఇళ్లకు ధరఖాస్తు చేసుకోవాలనే అవగాహన కూడా లేకపో వడం బాధాకరమన్నారు. దీనికి ప్రధాన కారణం తమను ఇక్కడి నుంచి పంపేస్తారేమోనని అభద్ర తాభావమని చెప్పారు. నిరుపేదలైన వీరంతా ఇంటి ళ్లపాది ఒకే ఇంట్లో ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమం లో నిరుపేదలైన కూలీల జీవన విధానం మార్చా ల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ ప్రాంతంలో కనీసం స్కూల్ కూడా లేకపోవడం దౌర్భాగమని తెలిపారు. రానున్న టీడీపీ ప్రభుత్వం లో ఖచ్చితంగా ఇలాంటి నిరుపేదల జీవన శైలీని మార్చేలా ప్రణాళికలు చేస్తామన్నారు. అందరికీ ఇళ్లు ఇవ్వడంతో పాటు జీవనోపాధి కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న స్కూల్‌ను మరో ప్రాంతంలో కలపడంతో నిరుపేదలైన పిల్లలు అంతదూరం వెళ్లలేక చదువులకు దూరమవ్రతున్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పొర్లుకట్ట పైభాగం ప్రాంతంవారికి ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ఇదే ప్రాంతంలో స్కూల్‌ను మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గెలిచేది నేనే...!

- నెల్లూరులో 10కి10 మావే
- పార్లమెంట్ కూడా టీడీపీదే
- ఎండింగ్ వర్క్‌లన్నీ కంప్లీట్ చేస్తా
- 2024లో టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వందే అధికారం
- మీడియాతో మాట్లాడిన నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్ ) :** తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థుల పేర్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు విడుదల చేశారు. నెల్లూరు సిటీ టీడీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా నారాయణ మీడియా తో మాట్లాడారు. ముందుగా ఫస్ట్ లిస్ట్ లో నారాయణ పేరును ప్రకటించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సారి...నెల్లూరులో పదికి పది స్థానాలను అత్యధిక మెజారిటీతో గెలిచి చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా నెల్లూరు పార్లమెంట్ ను టీడీపీ కైవసం చేసుకుంటుందని తెలిపారు. ప్రజలు ఎంతో నమ్మకంతో...వైసీపీ ప్రభుత్వానికి 151 సీట్లు ఇచ్చారని...కానీ ఆ నమ్మకాన్ని జగన్మోహన్‌రెడ్డి పోగొట్టుకున్నారన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అరాచక పాలన సాగిస్తూ...ప్రజల్ని తీవ్ర ఇబ్బందులకి గురి చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే...ఫస్ట్ నెల్లూరులో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తానన్నారు. నిరుపేదలందరి సొంతింటి కలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.

# నెల్లూరు టీడీపీదే...!

- 10కి 10 గ్యారెంటీ
- నేను మాట ఇస్తే తప్పను...!
- ఖచ్చితంగా వాళ్లకి షాపులిస్తాను
- నక్కలోళ్ల జీవన స్థితి మారుస్తాను
- నిరుపేదలందరికి సొంతింటి కల నెరవేరుస్తాను
- సీఎంది వన్ మెన్ షో
- ముఖ్యమంత్రి ఏది చెబితే అదే
- మినిస్టర్లు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, అధికారులది ఏమీ లేదు
- నెల్లూరు నగరం 51వ డివిజన్ లో బాబు షూరిటీ - భవిష్యత్‌గ్యారెంటీ

**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్):** అసలు రాష్ట్రంలో...వైసీపీ ప్రభుత్వం ఉందో లేదో...అన్న సందేహంలో ప్రజలు ఇప్పటికీ ఉన్నారని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ పర్యటనలో భాగంగా... నెల్లూరు నగరం 51వ డివిజన్‌లోని బోసు బొమ్మ.. నక్కలోళ్ళ సెంటర్ తదితర ప్రాంతాల్లో నారాయణ పర్యటించారు. ముందుగా డివిజన్ నాయకులు, స్థానికులు ఆయనకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారాయణ డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి వారి కష్టాలు, బాధలు తెలుసుకున్నారు. అదే సమయంలో...ఓ వృద్ధురాలి జీవన స్థితిని చూసిన ఆయన భావోద్వేగ్వానికి గురయ్యారు. ఆమెతో కొద్దిసేపు మాట్లాడారు. నాకు ఎవరూ లేరు నాయన...చెప్పింది...ఆ మాటతో నారాయణ మనస్సు బరువెక్కింది...అమ్మ...నీకు నేనున్నాను...నీ కష్టాలు...బాధల్ని నేను తీరుస్తానని ఆ వృద్ధురాలికి ఆయన కొండంత ధైర్యాన్ని ఇచ్చారు. స్థానికులు పలు సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన నారాయణ...2024లో మన ప్రభుత్వం వస్తుందని...రాగానే ఖచ్చితంగా మీ సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దీంతో వారందరూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ పొంగూరు




నారాయణ మీడియాతో మాట్లాడారు. ఈ డివిజన్ చాలా స్లమ్ ఏరియా అని.. గత 50 ఏళ్లుగా ఇక్కడే వీరు జీవనం సాగిస్తున్నారన్నారు. నేను పుట్టి పెరిగిందని నెల్లూరే అయినా... ఈ డివిజన్‌లో ఎప్పుడూ పర్యటించలేదన్నారు. ఎవరితో మాట్లాడినా...వారి బాధలు, కష్టాలు చెప్పుకుంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఖచ్చితంగా వీరి జీవన స్థితి మార్చాలని...అది ప్రభుత్వం బాధ్యత అని చెప్పారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల అయినా...నిరుపేదలు నిరుపేదలుగా ఉంటున్నారంటే అది ప్రభుత్వం వైఫల్యమేనన్నారు. ప్రతీ ఒక్కరితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నానని...వీరి జీవనం విధానంపైన తనకు కొంత అవగాహన కూడా వచ్చిందన్నారు. నేను మరో 15 రోజుల్లో ఈ డివిజన్ కి వస్తానని...వారందరితో మళ్లీ ఒక సారి మాట్లాడి...అధికారంలోకి రాగానే...అందరికి ఖచ్చితంగా షాపులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటే...అధికారుల్నే ఇక్కడికే పిలిపించి...స్పాట్‌లోనే వాళ్లకి షాపులు మంజూరు చేసేవాడనన్నారు. మీ అందరి ఆశీస్సులు...దీవెనలతో మరో రెండు నెలల్లో మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...వచ్చిన వెంటనే ఈ డివిజన్‌లోని నిరుపేదలకి ఇళ్లు, షాపులు కట్టిస్తానన్నారు. నిరుపేదలందరికి ఆర్థికంగా ఎదగాలన్నదే...టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు.

## అసలు ప్రభుత్వం ఉందా...?

ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో ఎవరికి తెలిదయని...అసలు ప్రభుత్వం ఉందో లేదో కూడా తెలియదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో మనం ఉన్నామని...ప్రజలందరూ ఐదేళ్లకు ఒక సారి ఒక నాయకుడుని ఎన్నుకుంటారన్నారు. పంచాయతీలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌లను ప్రజలు ఎన్నుకుంటారని... అదే విధంగా మున్సిపాలిటీ స్థాయిలో కార్పొరేటర్లను ఎన్నుకుంటారన్నారు. వీరందరూ కలిసి పరిపాలన చేయాలని...వీరిపైన ఎమ్మెల్యేలు, మంత్రులు ఉంటారని...వీరందరిపైన ముఖ్యమంత్రి ఉంటారన్నారు. ఇది ప్రజలు ఎన్నుకోబడిన వ్యవస్థ అని చెప్పారు. అయితే అసలు ఇక్కడ అధికారులు లేరని, లోకల్ బాడీ లేదని...ఎమ్మెల్యేలు లేరు...మినిస్టర్లు లేరు...మొత్తం వన్ మెన్...తాడేపల్లిలో గౌరవనీయులైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు ఏది చెబితే అదేననని...తనదైన శైలిలో జగన్ సర్కార్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కంప్యూటర్లు మాయమైపోతాయని...అదే విధంగా బిల్డింగ్ లు కూడా మాయమైపోతాయని సెటైర్లు వేశారు. 2024లో ఖచ్చితంగా తెలుగుదేశం ప్రభుత్వం భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా... నెల్లూరు మాదేనని...10కి 10 స్థానాలు సాధిస్తామని తేల్చి చెప్పారు. అధికారంలోకి రాగానే ప్రజలందరికి సుపరిపాలన అందిస్తామని... నెల్లూరు సిటీలో పెండింగ్ లో ఉన్న వర్క్ లన్నింటిని పూర్తి చేసి...స్మార్ట్ సిటీగా మారుస్తానని ప్రజలందరికి నారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 51వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి మీదురు ప్రశాంత్, డివిజన్ అధ్యక్షుడు కమతం ప్రేమ్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ కుండ బాలకృష్ణ,జనరల్ సెక్రటరీ ఆరవ రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మైఖిల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
ఆదివారం 25 ఫిబ్రవరి 2024

## సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ గెలుపు ఖాయం!

- ముస్లిం మైనార్టీ అధ్యక్షులు తేదేపా సీనియర్ నాయకులు షేక్ ఖలీల్ భాషా....!
- ెలవల విజయశ్రీ ని టిడిపి అభ్యర్థిగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం



**ఓజిలి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి-నెలవల విజయశ్రీ లి"గెలుపు తథ్యమని సీఎం చంద్రబాబు నాయుడు రావడం ఖాయం అని తిరుపతి పార్లమెంట్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా అన్నారు.పార్టీ అభ్యర్థిగా నెలవల విజయశ్రీ ని ప్రకటించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థుల పేర్లను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లు విడుదల చేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ టీడీపీ అభ్యర్థిగా పేరును ప్రకటించడం సంతోషకరమన్నారు.. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా మాట్లాడారు. ముందుగా ఫస్ట్ లిస్ట్ లో నెలవల విజయశ్రీ పేరును ప్రకటించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థిగా పాశి%శీ% నెలవల విజయశ్రీ ని ప్రకటించడం తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది అని నెలవల విజయశ్రీ గెలుపు తథ్యమని ఆమె గెలుపుని ఎవరు ఆపలేరని ఆయన తెలిపారు. హనుమన్న ఎన్నికల్లో వైసిపి ఖాళీ అవ్వడం ఖాయమని సీఎం చంద్రబాబు నాయుడు అవడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎప్పటికైనా తిరుపతే రాష్ట్ర రాజధాని అవుతుంది

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ వెల్లడి



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** ఏపి రాజధానిగా తిరుపతి సరైన ప్రదేశమని, ఎప్పటికైనా తిరుపతి ఏపి రాజధానిగా మారుతుందని కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుందని పేర్కొన్నారు. శనివారం నెల్లూరు ప్రెస్ క్లబ్ ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాలజ్ఞాని బ్రహ్మం గారు 300 ఏళ్ల క్రితమే తిరుపతి రాజధాని అవుతుందని తెలియజేసినట్లు వెల్లడించారు. మద్రాసు నుండి విడిపోయాక ఏపి రాజధానిగా తిరుపతిని ఎన్నిక చేశారని, కానీ అప్పటి రాయలసీమ నేతలు నెహ్రూకు మాయమాటలు చెప్పి రాజధానిని కర్నూలుకు తీసుకెళ్లారని అన్నారు. కర్నూలు తర్వాత హైదరాబాదు, అక్కడి నుండి అమరావతికి మారిందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజధాని వైజాగ్ అంటున్నారన్నారు. ఎప్పటికైనా తిరుపతి రాజధాని అవుతుందని జోస్యం చెప్పారు. తిరుపతిజిల్లాలో రాపూరు నుండి ఏర్పేడు వరకూ లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, తిరుపతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉందన, తిరుపతి %--% వెంకటగిరిలో కొండలు ఉన్నాయని, పెద్ద పెద్ద యూనివర్శిటీలు కూడా ఉన్నాయన్నారు. రాజధానికి కావల్సిన అన్నీ అర్హతలు తిరుపతికి ఉన్నాయని, ఎప్పటికైనా తిరుపతే రాజధానిగా మారుతుందని చింతా మోహన్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం రాబోతుందని, వచ్చే ఎన్నికల్లో బిజేపి కూటమికి దేశవ్యాప్తంగా 150 సీట్లకు మించి రావని, కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.

# ఉమ్మడి నెల్లూరు జిల్లాలో...
# 6 మంది అభ్యర్థులను ప్రకటించిన టీడీపీ








**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్) :** తెలుగుదేశం %--% జనసేన కూటమి రాష్ట్రంలోని 175 అసెంబ్లీ సీట్లకు గానూ 118 సీట్లలో అభ్యర్థుల ను ఖరారు చేసింది. 118 సీట్లలో 94 మంది టిడిపి అభ్యర్థులు కాగా, 24 మంది జనసేన పార్టీ అభ్యర్థులు. టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడు 94 మంది అభ్యర్థులను ప్రకటించగా, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తమకు కేటాయించిన 24 సీట్లలో 5 మంది పేర్లను మాత్రమే ప్రకటించి, మిగతా జాబితా రెండు రోజుల్లో విడుదల చేస్తానని ఇవాళ వెల్లడించారు. ఇక ఉమ్మడి నెల్లూరుజిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉండగా, వాటిల్లో 6 మంది అభ్యర్థులను టిడిపి ప్రకటించింది. ముందు నుంచి అనుకున్న విధంగానే నెల్లూరు సిటీ అభ్యర్థిగా నారాయణ విద్యా సంస్థల అధినేత పొంగూరు నారాయణను ఖరారు చేశారు. నెల్లూరు రూరల్ నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేరును ప్రకటించారు. గూడూరు నియోజకవర్గం నుండి అందరూ ఊహించినట్లుగానే మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేరును చంద్రబాబు ప్రకటించారు. సూళ్లూరుపేట స్థానంకు మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రమణ్యం కుమార్తె విజయశ్రీను ఎంపిక చేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఇక ఉదయగిరి స్థానంలో కొత్త అభ్యర్థి కి అవకాశం ఇచ్చారు. గత ఏడాదిగా వివిధ సేవా కార్యక్రమాలతో నియోజకవర్గ ప్రజలకు చేరువైన ఎన్.ఆర్.ఐ కాకార్ల సురేష్ ను ఖరారు చేశారు. కావలి నియోజకవర్గానికి కావ్య కృష్ణారెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. ఇక మిగిలిన ఆత్మకూరు, కోవూరు, సర్వేపల్లి, వెంకటగిరి అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆత్మకూరు నుండి ఆనం రామనారాయణరెడ్డి, కోవూరు నుండి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వెంకటగిరి నుండి కురుగొండ్ల రామకృష్ణ, సర్వేపల్లి నుండి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉండగా వాటిల్లో మార్పులు జరిగే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తోంది. మార్పు లేకపోయి ఉన్నట్లయితే ఆయా స్థానాల అభ్యర్థులను కూడా ఇవాళే ప్రకటించే వారు. మార్పులు చేర్పులు ఉన్నాయి.

# సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి

- నెలవల విజయశ్రీ గెలుపు తథ్యం
- తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య
- నెలవల విజయశ్రీ ని టిడిపి అభ్యర్థిగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం




ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) సూళ్లూరుపేట టిడిపి అభ్యర్థి-నెలవల విజయశ్రీ గెలుపు తథ్యమని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి పార్టీ అభ్యర్థిగా నెలవల విజయశ్రీ ని ప్రకటించడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ అభ్యర్థిగా పాశి%శీ% నెలవల విజయశ్రీ ని ప్రకటించడం తెలుగుదేశం పార్టీ విజయానికి నాంది అని నెలవల విజయశ్రీ గెలుపు తథ్యమని ఆమె గెలుపుని ఎవరు ఆపలేరని తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్యఅన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కు సూళ్లూరుపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంతరం మిఠాయిలు పంచిపెట్టి ఆనందం వ్యక్తం చేశారు.